క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన సభ్యులు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి యునైటెడ్ క్రిస్టియన్ సర్వీస్ సొసైటీ మండల నూతన కమిటీని స్టేట్ కన్వీనర్ కోనే ప్రభు ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎ.ఎలీషా, ఉపాధ్యక్షుడిగా ఆర్.జకరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆర్.వంశీరాజ్, సహాయ కార్యదర్శిగా వై.మత్తయ్య, కోశాధికారిగా షాలోంరాజు, గౌరవ అధ్యక్షునిగా ఎన్.దయాకర్, మరికొంత మందిని సలహాదారులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవకుమార్, రాజరావు, దయాపతి, రత్నం, సునిలుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల షిలోహా మినిస్ట్రీస్ చర్చి ఆవరణలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బీపీ షుగర్ రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరంలో షిలోహామినిస్ట్రీస్ చర్చి నిర్వాహకులు ఏకుల సామేల్, ఏకుల సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

మిర్యాలగూడ : శేరిలింగంపల్లిలోని ఆల్విన్‌కాలనీలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలని తెలంగాణ ఉద్యమకారుడు కొండారపు నాగేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. తెలంగాణ సమాజం ఎంతగానో గౌరవించుకునే జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీవిద్య రాజు అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జితేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, 28 గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు సమావేశానికి సకాలంలో రావాలని కోరారు.

వసంత మృతి బాధాకరం



వసంత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి : మండల పరిధిలోని మోద్దులమల్లేపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ వసంత మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఆమె కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

శ్రీధర్‌కు నివాళి

పెద్దఅడిశర్లపల్లి : ఉమ్మడి మండలంలోని మాధాపురం గ్రామానికి చెందిన రమావత్ శ్రీధర్ మృతి బాధాకరం అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం శ్రీధర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత

నల్లగొండ టౌన్ : నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్‌కు చెందిన చెవ్వ రామ్‌రెడ్డి(70) మంగళవారం మృతి చెందాడు. దీంతో మట్టిమనిషి పాండురంగారావు సూచన మేరకు మృతుడి కుటుంబ సభ్యులు నల్లగొండ మెడికల్ కళాశాలకు రామ్‌రెడ్డి మృతదేహాన్ని అప్పగించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారి, బుచ్చిబాబు, రమణ, వైస్‌ప్రిన్సిపాల్, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో నిధుల లేమీ!

- ఐదునెలలుగా వేతనాల్లేక ఉద్యోగులకు ఇబ్బందులు
- డీజిల్ లేక నిలిచిపోయిన చెత్త సేకరణ వాహనాలు
- పన్నుల నుంచి ఆదాయం తక్కువ
- ప్రభుత్వ నిధులపైనే ఆధారం



మున్సిపాలిటీ కార్యాలయం

నాగార్జునసాగర్ : నూతనంగా ఏర్పాటైన నందికొండ మున్సిపాలిటీ నిధులు లేమీతో కొట్టుమిట్టాడుతుంది. దీంతో ఉద్యోగులకు, సిబ్బందికి వేతనాలు, చెత్త తొలగింపు వాహనాలకు డీజిల్ పోయించలేని పరిస్థితి దాపురించింది. దీంతో కేవలం హిల్‌కాలనీ మెయిన్‌బజారు ,పైలాన్ మెయిన్ బజారులలో పేరుక పోతున్న చెత్తను మాత్రమే తొలగిస్తున్నారు. వీధుల్లో, ఇళ్లలో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వ నిధులే ఆదాయం..

నందికొండ మున్సిపాలిటీలోని కాలనీలు నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసినవి. ఆరు దశాబ్దాల తర్వాత గత ప్రభుత్వం ఈ కాలనీలను జనాభాను బట్టి మున్సిపాలిటీని చేసింది. ఇక్కడి ఇళ్లను కూడా నివాసితులకే విక్రయించింది. ఇంకా 60శాతం ఇళ్లను విక్రయించాల్సి ఉంది. ఆ ఇంటి యజమానులకు ఇంటినెంబర్లు అలాట్ చేసి నోటిఫికేషన్ ఇచ్చి ఇంటి, పన్నుతో పాటు నీటిపన్ను వసూలు చేయాలి. అలాగే స్థలాలు క్రయ విక్రయాలు జరిగితే వచ్చే రిజిస్ట్రేషన్ ఫీజుల్లో కొంత వాటా వస్తుంది. ప్రస్తుతం కేవలం ప్రభుత్వం ఇచ్చే నిధుల మీదనే ఆదారపడి మున్సిపాలిటీ నడుస్తుంది.

వేతనాలు లేక ఐదు నెలలు..

గతంలో పనిచేసి వెళ్లి పోయిన కమిషనర్ రవీందర్‌రెడ్డికి, ఇటీవల వచ్చి రెండునెలల్లోనే తిరిగి వెళ్లి పోయిన ప్రభాకర్‌రెడ్డికి వేతనాలు చెల్లించలేదు. అలాగే మున్సిపాలిటీలో పనిచేసే ఉద్యోగులకు, పారిశుద్ధ్యకార్మికులకు గత ఐదునెలలుగా వేతనాలు ఇవ్వక పోవడంతో వారి జీవితాలు దుర్భరంగా మారాయి. కుటుంబాలను పోషించేందుకు అప్పులు పుట్టక విలవిలలాడుతున్నారు.

పేరుకుపోతున్న చెత్త..

చెత్తను తొలగించేందుకు ఏర్పాటు చేసిన నాలుగు ఆటోల్లో రెండు వాహనాలకు బ్యాటరీలు చెడిపోయాయి. ట్రాక్టర్‌కు డైనమో పోవడంతో అది కూడా మూలకు పడింది. కేవలం రెండు వాహనాలు నడుస్తుండగా వాటికి డీజిల్ లేదు. ఇప్పటికే డీజిల్ బంక్‌లో రూ.3.5లక్షల అప్పుగా డీజిల్ పోయించారు. పాత అప్పు తీర్చితేనే కొత్త అప్పు ఇస్తానని బంక్ యజమాని తేల్చి చెప్పాడు. వర్కర్లు సొంత పూచీకత్తుపై కేవలం రోజుకొక ట్రిప్పుకు కాలనీల్లో ఆటోలను తిప్పేందుకు పదిలీటర్లు పోయించుకోని మెయిన్ బజార్లలో చెత్తను ఎత్తుకుపోతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

మున్సిపాలిటీలోని సిబ్బంది ఐదునెలలుగా వేతనా లు లేక విలవిలాడుతున్నాం. కనీసం కుటుంబ నడిచేందుకు అప్పులు పుట్టే పరిస్థితి లేదు. ప్రభుత్వం స్పందించి ప్రత్యేక నిధులు ఇచ్చి తమకు వేతనాలు చెల్లించాలి.

– వెంకట్‌రెడ్డి, బిల్ కలెక్టర్

త్వరలో పూర్తిస్థాయి వేతనాలు చెల్లిస్తాం



త్వరలో పూర్తి స్థాయి వేతనాలు చెల్లించేందుకు ఏర్పాటు చేస్తున్నాం. డీజిల్ కోసం బంక్ యజమానికి కొంత నగదు చెల్లించి చెత్త డంపింగ్ వాహనాలను తిప్పేందుకు ప్రయత్నిస్తాం. కేవలం ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే మున్సిపాలిటీని నెట్టుక రావల్సి ఉంది. ప్రత్యేకంగా నిధులు ఇస్తేనే ముందుకు వెళ్లగలుగుతాం.

–వీరారెడ్డి, ఇన్‌చార్జ్ కమిషనర్

ఇంటింటికీ అయోధ్య అక్షింతల పంపిణీ



త్రిపురారం : అల్వాలపాడులో ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేస్తున్న గ్రామస్తులు



నిడమనూరు : శాఖాపురంలో అక్షింతలు పంపిణీ చేస్తున్న స్థానిక ఆలయ కమిటీ నాయకులు

త్రిపురారం : అయోధ్య నుంచి పంపిన అక్షింతలను మండలంలోని అల్వాలపాడు గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులు గ్రామంలో వీధుల్లో నృత్యాలతో రామ నామం జపిస్తూ మంగళవారం ప్రతి ఇంటికీ అయోధ్య అంక్షింతలు పంపిణీ చేశారు. ఈ నెల 22న ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెవుల రామయ్య, రవి కుమార్, సైదా, గంగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

నిడమనూరు : అయోధ్య అక్షింతలను మంగళవారం మండలంలోని శాఖపురంలో ఇంటింటికి పంపిణీ చేశారు. స్థానిక రామాలయ కమిటీ ఆధ్వర్యంలో మేళ తాళాలతో గ్రామంలో తిరుగుతూ ఇంటింటికి పంపిణీ చేశారు. అయోధ్యలో ఈనెల 22న నిర్వహించే రాములవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ప్లాంప్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వల్లభదాసు సత్యనారాయణ, లక్ష్మీనర్సు, వీరయ్య, అంజయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

మర్రిగూడ : ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఓటు హక్కును ఫిబ్రవరి 6వరకు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బక్కా శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అర్హత కలిగిన పట్టభద్రులు తమ డిగ్రీ సర్టిఫికెట్, ఓటరు, ఆధార్‌కార్డు, ఫొటోలతో ఆన్‌లైన్ లేదా, తహసీల్దార్ కార్యాలయంలో ఆఫ్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. మండలంలో నేటివరకు 182మంది ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నట్లు, వాటిని పరిశీలించనున్నట్లు తెలిపారు.

కేఆర్ ఎస్టేట్ లక్కీ డ్రా విజేతల ప్రకటన



కేఆర్ ఎస్టేట్‌లో డ్రా విజేతలను ప్రకటిస్తున్న నిర్వాహకులు

మిర్యాలగూడ : పట్టణంలో కేఆర్ ఎస్టేట్ 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ కాంప్లెక్స్‌ల దుకాణాదారులు లక్కీ డ్రా నిర్వహించారు. గతేడాది సంక్రాంతి పండుగ రోజు ప్రారంభమైన ఈ లక్కీ డ్రా కూపన్లు సంవత్సరం పాటు ఇచ్చారు. ఆయా దుకాణాల్లో వస్తువులను కొనగోలు చేసిన వినియోగదారులకు కూపన్లు ఇచాచరు. మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా లక్కీ డ్రా తీశారు. ఆ కాంప్లెక్స్ యజమాని కర్నాటి శ్రీనివాస్ డ్రా తీసి విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి త్రిపురారం మండలం బాబుసాయిపేటకు చెందిన మహేశ్వరికి యాక్టీవా వాహనం, రెండో బహుమతి పాలకీడు మండలం జాన్‌పాడుకు చెందిన బి.దేవికి ఏసీ బహుమతి, మూడవ బహుమతి మిర్యాలగూడకుఏ చెందిన సానియాబేగంకు టీవీ, నాలుగో బహుమతి పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన డి.శివకు ఫ్రిడ్జ్, 5వ బహుమతి మండలంలోని టీకేతండాకు చెందిన దీక్షకు కూలర్ అందజేశారు. వీరితోపాటు మరో వంద మందికి కన్సోలేషన్ బహుమతులు అందచేశారు. తమ వ్యాపార అభివృద్ధికి సహకరించిన వినియోగదారులందరికి దుకాణ యజమానులు కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



త్రిపురారం : మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఎస్‌ఐ వీర శేఖర్



పెద్దవూర : మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ అనురాధ

త్రిపురారం : సంక్రాంతి పండగను పరస్కరించుకొని మండలంలోని కంపాసాగర్ గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొండా భాస్కర్ ఆర్థిక సాయంతో త్రిపురారం ఎస్‌ఐ వీర శేఖర్ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి అవిరెడ్ల రేణుఖ రూ. 3వేలు, రెండవ బహుమతి బూర అంజలి రూ. 2 వేలు, మూడో బహుమతి యల్లావుల మంగమ్మ రూ. వెయ్యి, నాలుగవ బహుమతి మాదర బోయిన దీపిక రూ. 500 బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య,సైదయ్య, నంద్యాల రంగారెడ్డి, సైదులు, సింగం సైదులు, నాగరాజు, మహేందర్ పాల్గొన్నారు.

పెద్దవూర : సంక్రాంతి పండగను పరస్కరించుకొని మండలంలోని పులిచెర్ల గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనురాధ సుందర్‌రెడ్డి, సర్పంచ్ ధాసరి సైదమ్మ నాగయ్యలు పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దేవసాని పుల్లా రెడ్డి, ఉప సర్పంచ్ బోడ్డుపల్లి చిరంజీవి, గుజ్జ చెన్నా రెడ్డి, వెంకటయ్య, ఎల్లయ్య గౌడ్,లక్ష్మీ సత్యనారాయణ, వెంకటయ్య కొండల్, స్వప్న శ్రీను, సైదమ్మ నారయ్య, లోకానందం, ఈదయ్య, గుండాల పాపయ్య, మచ్చ అంజి, తలారి అఖీల్ పాల్గొన్నారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

రామగిరి (నల్లగొండ) : నల్లగొండలో ఈనెల 28న నిర్వహించనున్న మహిళా శక్తి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత ప్రభారి వరలక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలోని మాధవ స్మారక నిలయంలో సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. మహిళా శక్తి సమ్మేళన కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 18 నుంచి 60సంవత్సరాలున్న మహిళలంతా పాల్గొనవచ్చని తెలిపారు. ఈ సమ్మేళనం గంధంవారిగూడెంలో గుండగోని మైసయ్య కన్వెన్షన్ హాలులో ఈనెల 28న ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, వినీలారెడ్డి, నన్నూరి లత, దేవిక, వసంత, అరుణ, జ్యోతి, విజయ, అనురాధ, పావని, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : నియోజకవర్గ వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ జానిపాషాలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంబటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మకర సంక్రాంతి వేడుకలు, మంగళవారం కనుమ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటి ముంగిట ముగ్గులతో అలరించారు. గ్రామాల్లో చిన్నారులు పతంగులు ఎగరవేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలవాసులు పాల్గొన్నారు.

విడతల వారీగా సాగర్‌నీరు అందించాలి

నేరేడుచర్ల : సాగర్ ఆయకట్టు ప్రాంతమైన ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు విడతల వారీగా అయిన సాగు నీటిని అందించాలని జిల్లా మత్స్య సహకార సంఘం ప్రమోటర్ పేరబోయిన వీరయ్య ముదిరాజ్, రైతు సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్, కొణతం సత్యనారాయణరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల చెరువుల్లో చేపల పిల్లలను వదిలిందని కానీ చెరువుల్లో నీరు సమృద్ధిగా లేకపోవడంతో చేపపిల్లలు మృత్యువాత పడుతున్నాయన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని నీటి విడుదల చేసి పంటలను కాపాడడంతో పాటు మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ అధికారులతో నిర్వహించి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలో ప్రతిరోజు శానిటేషన్ చేయాలని, చెత్త సేకరించే వాహనాలు ప్రతివాడకు వెళ్లాలని ఆదేశించారు. ప్రజలతో మమేకమై పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు విద్యా, వైద్యసేవలందించాలి

పానుగోతు లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు విద్యా, వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విజేతలకు యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు, గెజిటెడ్ మాజీ ప్రధానోపాధ్యాయుడు పానుగోతు లక్పతినాయక్ కుమారుడు పానుగోతు గోపినాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి లక్పతినాయక్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. అదేవిధంగా గురుకులా రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్ మాట్లాడుతూ లక్పతినాయక్ ట్రస్ట్ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ట్రికార్ రాష్ట్ర మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రునాయక్, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, ఎంఈఓలు బాలాజీనాయక్, ఛత్రునాయక్, ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, లక్పతినాయక్ సతీమణి పద్మ, నాయకులు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, నానిక్యనాయక్, ఉమాకర్‌రెడ్డి, హనుమంతునాయక్, హతీరాం నాయక్, వెంకన్న, గోపినాయక్, తిరుపతినాయక్, సైదులు, వెంకటేశం, బక్కా శ్రీనివాస్, మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, కర్ర విజయలక్ష్మీ, అజయ్, విజయ్, జీవన్, డాకునాయక్ పాల్గొన్నారు.

సైన్స్ ఆఫ్ కన్సల్టెన్సి క్యాలెండర్ ఆవిష్కరణ

సైన్స్ ఆఫ్ కన్సల్టెన్సి నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరీని మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చందాల సదానందం, నాగునాయక్, సిద్ధునాయక్, ప్రశాంత్, లక్ష్మణ్, కోట సంజీవ్, కోట చంద్రబాబు, అఖిల్ పాల్గొన్నారు.

గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి కృషి

నియోజకవర్గంలోని గంగపుత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గంగపుత్రుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైదులు, శ్రీనివాస్, శ్రీనివాస్, అంబటి వీరయ్య, శ్రీనివాస్, కృష్ణ, వెంకటేశ్వర్లు, అంజయ్య, మల్లయ్య, శివ, నరేష్, లక్ష్మయ్య, అనిల్, ప్రసాద్ యాదగిరి, రాము, సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి రంగనాథస్వామి కల్యాణం



మిర్యాలగూడ : గోదాదేవి రంగనాథస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



హాలియా : గోదాదేవి అమ్మవారి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

మిర్యాలగూడ : మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రీగోదాదేవిరంగనాథస్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో కల్యాణాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ శరత్‌బాబు, అర్చకులు రాధాకృష్ణమాచార్యులు, బొప్పన రామకోటేశ్వర్‌రావు, సత్యనారాయణ, రాంప్రసాద్, లింగంపల్లి రవి, శంకర్, ఏడుకొండలు, కృష్ణ, నాగయ్య, భక్తులు పాల్గొన్నారు.

హాలియా : ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా హాలియా పట్టణంలోని స్వయంభూ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గోవర్ధనా రాఘవాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ్యాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గోదాదేవి కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు గోవర్ధనా రాఘవాచార్యులు, మనాది రవీందర్, గార్లపాటి శేఖర్, వెంకట్ రెడ్డి, సరస్వతి, అరుణ, భాగ్య, స్వాతి, శోభ, రాజ్యలక్ష్మి, చంద్రకళ, భక్తులు ఉన్నారు.

దొంగతనం కేసులో ఇద్దరికి రిమాండ్

డిండి : అక్రమంగా దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మీరజోట్ నర్సింహ్మా, కమల దంపతులు 6 నెలల నుంచి హైదరాబాద్‌లోని బాలాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఉంటూ కూలీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రతి రోజూ కూలి పని దొరక్క పోవడంతో కుటుంబం గడవటం కష్టంగా మారిందని దొంగతనం చేయాలని దంపతులిద్దరు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో నర్సింహ్మా, కమల కలిసి సోమవారం తెల్లవారు జామున మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర బోర్ మెటర్ మెకానిక్ షాపు వద్ద మరమ్మత్తుల నిమిత్తం బయట ఉంచిన 5 బోరు మోటర్‌లు, స్క్రాఫ్‌కు వేసే బోర్ మోటర్ విడిభాగాలను టీఎస్ 05 యూఈ 6816 నంబర్ గల ఆటోలో ఎత్తి హైదరాబాద్ వైపు వెళ్తున్నారు. అప్పటి వరకే అదే రోడ్డుమార్గంలో డిండి పట్టణ శివారులో తనిఖీలు చేస్తున్న పోలీసులకు ఆటో పట్టుబడింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టిననంతరం నర్సింహ్మా, కమలను మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ. సైదులు తెలిపారు.

ఘనంగా ఫలహారపు బండ్ల ఊరేగింపు



ఫలహారపు బండ్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు

చింతపల్లి : మండల పరిధిలోని హోమంతాలపల్లి గ్రామంలో సోమవారం ఫలహారపు బండ్ల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. ప్రతి ఏడాది మాదిరిగానే ఉపవాస దీక్షలు ఉండి గ్రామంలోని కాడెద్దులకు పూజలు నిర్వహించి ఎడ్ల బండ్లను అలంకరించి గ్రామ పురవీధుల్లో డప్పు చప్పుళ్లతో ఊరేగిస్తూ గ్రామంలోని పెరుమాండ్ల దేవాలయం చుట్టు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు చింతపల్లి మండలం కాకుండా చుట్టుపక్కల మండలాలైన దేవరకొండ, చారకొండ, మాడ్గుల తదితర మండలాల నుంచి ప్రజలు వేల సంఖ్యలో తరలివచ్చారు. సంక్రాంతి సందర్భంగా ఇక్కడ ఎడ్ల బండ్ల ఊరేగింపు కొనసాగుతుంది.

ఆర్టీఐఏ వికాస సమితి మండలాధ్యక్షుడిగా నరేష్‌కుమార్

మాడుగులపల్లి : సమాచార హక్కు వికాస సమితి మాడుగులపల్లి మండలాధ్యక్షుడిగా సింగం నరేష్‌కుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఆ సంఘం 8వ రాష్ట్ర మహాసభలో ఆర్టీఐ మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, గౌరవాధ్యక్షుడు యరమాద కృష్ణారెడ్డి, కాచం సత్యనారాయణ అతడికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఆర్టీఐఏ చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నంబర్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

మిర్యాలగూడ అర్బన్ : నంబర్ లేకుండా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ సీఐ రాఘవేందర్ అన్నారు. మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన వాహనాలను స్వాధీనం చేసుకున్న అనంతరం పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడారు. నంబర్ లేకుండా ప్రయాణించే లూనా అయినా.. ఆడి కారు అయినా ఒకే విధంగా పరిగణిస్తామని చట్టప్రకారం చర్యలు తీసుకుని ఆ వాహనాలను సీజ చేస్తామని హెచ్చరించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



హాలియా : నాగలక్ష్మి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ బెదుదూరి వెంకట్‌రెడ్డి సతీమణి బెదుదూరి నాగలక్ష్మి (48) అనారోగ్యంతో సోమవారం తెల్లవారు జామున మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మదారిగూడెం గ్రామంలో బాధిత నివాసానికి వెళ్లి బెదుదూరి వెంకట్‌రెడ్డిని పరామర్శించారు. మృతురాలు నాగలక్ష్మి మృతదేహంపై ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీలు పేర్ల సుమతి పురుషోత్తం, భగవాన్ నాయక్, మాజీ పెద్దిరాజు యాదవ్, నాయకులు మల్లారెడ్డి, సతీష్‌రెడ్డి, హలీం, జలీల్, షేక్ జానీ, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రమేష్, మద్దిమడుగు మార్క్ పాల్గొన్నారు.